# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 448 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.26.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## ఢిల్లీకి సీఎం, మంత్రులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 25

బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించేందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ కుమార్ ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లనున్నారు. ముందుగా వారు న్యాయ నిపుణులతో భేటీ అవుతారు. అనంతరం న్యాయపరమైన అవరోధాలు లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు.


## ఢిల్లీ సీఎంకు మళ్లీ మునుపటి భద్రత



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు,25

ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమెకు కేంద్ర ప్రభుత్వం సీఆర్పీఎఫ్ 'జెడ్' కేటగిరీ భద్రతను కల్పించింది. తాజాగా ఆ భద్రతను కేంద్రం వెనక్కి తీసుకుందని ఓ అధికారి తెలిపారు. దీంతో రేఖా గుప్తాకు ఢిల్లీ పోలీసులు మునుపటి భద్రతను కల్పించారు.

## ఇండియాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 25

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ త్వరలో భారతదేశాన్ని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. ఆయన పర్యటన తేదీని నిర్ణయించేందుకు ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నట్లు ఆ దేశ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్చుక్ తెలిపారు. గత ఏడాది ఆగస్టులో కైవ్ను సందర్శించిన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెలెన్స్కీని భారతదేశానికి ఆహ్వానించారు.

## మండలానికో జన ఔషధి స్టోర్

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రతి మండలంలోనూ జన ఔషధి స్టోర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చర్య ద్వారా పేదలపై భారం తగ్గుతుందని చెప్పారు. జన ఔషధి స్టోర్లు పెట్టేందుకు బిసి కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని ఆదేశిం చారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న వైద్య కళాశాలల పురోగతిపై ఆరా తీశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి వెయ్యిమందికి 3 బెడ్లు ఉండాలని సూచించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

## 20 సంవత్సరాల తర్వాత ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### తెలంగాణకు ప్రత్యామ్నాయ పదం ఉస్మానియా యూనివర్సిటీ సీఎం రేవంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25

20 సంవత్సరాల తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి హోదాలో అడుగుపెట్టింది ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే. ఈ సందర్భంగా సోమవారం ( ఆగస్టు 25 ) ఓయూలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ప్రత్యామ్నాయ పదం ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. పీవీ నరసింహారావు ఓయూ గడ్డ నుంచి ధిక్కార స్వరం వినిపించారని అన్నారు. ఓయూ అడ్డాగా కమ్యూనిస్టులు పోరాటం చేసారని.. తొలి తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన మర్రి చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, గద్దర్ లను అందించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు సీఎం రేవంత్. తెలంగాణకు ఏ సమస్య వచ్చినా ఓయూ నుంచే చర్చ మొదలవుతుందని.. చదువుతో పాటు పోరాటాలు నేర్పిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. ఆనాడు రాజకీయ నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేశారని.. శ్రీకాంత చారి అమరుడైనా.. వారి కుటుంబానికి ఏమి చేయలేకపోయారని అన్నారు. దేశానికి లాయర్, డాక్టర్ కాకుండా ఐఏఎస్,ఐపీఎస్ లను అందించిన గడ్డ ఉస్మానియా అని




అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కళా విహీనంగా మారిందని.. తెలంగాణ సమాజానికి మెల్కొలిపే ఓయూను కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు సీఎం రేవంత్. దళిత బిడ్డను ఓయూ వీసీ గా నియమించామని.. తెలంగాణ సమాజానికి అందించే మేధా సంపత్తి ఓయూ నుంచే రావాలని అన్నారు సీఎం రేవంత్. యువ నాయకత్వం ఈ దేశానికి అవసరమని.. చైతన్యం ఉన్న యువకులను రాజకీయంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీ విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారని.. డ్రగ్స్ మహమ్మారి తెలంగాణ సమాజాన్ని పట్టి పీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు సీఎం రేవంత్...

## బీసీ బిల్లులను ఆమోదించండి స్పీకర్ గడ్డం ప్రసాద్

### కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు స్పీకర్ గడ్డం ప్రసాద్ వినతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 25

తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా పాస్ చేసి, రాష్ట్రపతికి పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించేలా కృషి చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోరారు. ఆదివారం ఢిల్లీ అసెంబ్లీలో ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ముందుగా అమిత్ షాను స్పీకర్ గడ్డం ప్రసాద్ శాలువాతో సన్మానించారు. అనంతరం కాసేపు ముచ్చటించారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల గురించి ప్రస్తావించారు. ఓబీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని అమిత్ షాకు వివరించారు. ఈ బిల్లులను గవర్నర్ కు పంపగా, గవర్నర్ కార్యాలయం రాష్ట్రపతి ఆమోదం కోసం ఢిల్లీకి పంపినట్లు తెలిపారు. అయితే నాలుగు నెలలు గడుస్తున్నా, ఈ బిల్లులు ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. దీనివల్ల లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారిందన్నారు. ఈ విషయంలో చొరవ చూపి, బీసీలకు మేలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపేలా కృషి చేయాలని రిక్వెస్ట్ చేశారు.




ఈ విజ్ఞప్తిపై అమిత్ షా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

ఓం బిర్లా విందుకు హాజరైన స్పీకర్

పార్లమెంట్ ప్రాంగణంలోని ఎన్ఎక్స్ లో ఆదివారం ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ప్రతినిధులకు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా విందు ఇచ్చారు. కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, మండలి చైర్మన్లు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ విందులో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యులు హాజరయ్యారు.అలాగే ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఇచ్చిన విందులోనూ తెలంగాణ స్పీకర్ బృందం పాల్గొన్నది...

## ఢిల్లీ సీఎంపై దాడి కేసు కత్తితో దాడికి ప్లాన్ చేసిన నిందితుడు



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25

ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి కేసులో సంచలన విషయాలు తొలుత కత్తితో దాడి చేయాలని నిందితుడు రాజేశ్ సక్రియా ప్లాన్ భద్రతను చూసి కత్తి పడేసి, చేయి చేసుకున్న వైనం కేసులో మరో నిందితుడు తహసీన్ సయ్యద్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు నిందితుడికి ఆర్థిక సాయం అందించి, నిరంతరం టచ్‌లో ఉన్న స్నేహితుడు వీధికుక్కల తరలింపుపై కోపంతోనే దాడికి పాల్పడినట్లు వెల్లడి

## జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపాలా? అమిత్ షా



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25

30 రోజులు జైలులో ఉంటే పదవి కోల్పోయే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో ప్రవేశపెట్టింది జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపాలా? ఇటీవల జైలుకు వెళ్లిన తర్వాత కూడా రాజీనామా చేయని ధోరణి కనిపిస్తుంది. తమిళనాడు, ఢిల్లీలో మంత్రులు, సీఎం జైలుకు వెళ్లినా రాజీనామా చేయలేదు. జైలుకెళ్తే రాజీనామా చేయాల్సిందే నేడు సోమవారం ఓ ఇంటర్వ్యూలోకేంద్ర హోంమంత్రి అమిత్ షా

# ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం: డీఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని వనవాసీ కళ్యాణ పరిషత్ సేవాలాల్ మహరాజ్ విద్యార్థులకు మరియు శ్రీసత్యసాయి సమాజ సేవా ట్రస్ట్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన కొత్తగూడెం డీస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ మరియు 1 టౌన్ సిఐ కరుణాకర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో (ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండేషన్ శ్రీకాంత్ లడ్డు,మరియు టీం మెంబెర్స్ శివ,ఉదయ్,సుధీర్ బాబు,సత్యసాయి,కౌశిక్, (ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, ట్రస్టు నిర్వాహకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారు కటోర దీక్షతో సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి: ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



**నివాస్ న్యూస్ భద్రాచలం**

ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకొని ప్రతిరోజు కోచ్,పిఈటి,పీడీల సలహాలు సూచనలు పాటిస్తూ సాధన చేస్తే తప్పనిసరిగా విజయం అదే వరిస్తుందని అందుకు ప్రతి విద్యార్థి కటోర దీక్షతో ప్రతిరోజు క్రీడలలో పాల్గొనాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన ఛాంబర్ లో 34వ సౌత్ జోన్ మీట్ హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలానికి చెందిన బట్ట పృధ్విక 100 మీటర్స్ హ్యాండిల్స్ లో రెండవ స్థానం,జావలింగ్ త్రోలో ఎస్.కె అమ్రిన్ రెండవ స్థానం మరియు జనగాంలో జరిగిన సబ్ జూనియర్ స్టేట్ మీట్ లో కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు కె.సోమ భద్రం 60మీ. మొదటి స్థానం,వి.వాసు తృతీయ స్థానంలో గెలుపొందారు.పతాకాలు సాధించిన క్రీడాకారులకు పదివేల రూపాయల విలువగల రెండు జతల ట్రాకింగ్ షూస్,రన్నింగ్ స్పైక్స్ ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తప్పని సరిగా వారికి ఇష్టమైన క్రీడల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని, క్రీడలలో పాల్గొని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ,జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, కోచులు గిరి,జి.ప్రసాద్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విత్తన,మట్టి మొక్క గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం:ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్,



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టి,విత్తనములు మొక్కలతో తయారైన గణపతిని పూజించాలని ప్రకృతి హరిత దీక్ష అండ్ గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకుడు,సింగరేణియన్ మన్ కీ బాత్ కె.ఎన్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలో విత్తన, మట్టి మొక్క గణపతిని ప్రతిష్ఠించి ఆయన ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2019 నుంచి విత్తన,మట్టి మొక్క గణపతులను పంపిణీ చేస్తున్నామని,పూజ అనంతరం గణపతి వారిని నీటిలో నిమజ్జనం చేసిన తర్వాత విత్తనములు, మొక్కలు మీకు కావలసిన చోట నాటాలని,విత్తనములు మొక్కలు వృక్షాలుగా మారి, ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయని, తద్వారా గణేశ్ ఉత్సవాలను మరింత పవిత్రంగా జరుపుకోవచ్చునని అన్నారు.గతంలో కె ఎన్ రాజశేఖర్ కు గణపతి ప్రతిమల నుండి ఇచ్చిన మొక్కలు మంచిగా పెరుగుతున్నాయని, అదేవిధంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఇంటికి కనీసం ఒక విత్తన మట్టి మొక్క గణపతి ప్రతిష్టించాలనే సంకల్పం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.మొక్కల రాజశేఖర్ తన ప్రకృతి హరిత దీక్ష ద్వారా ఇప్పటివరకు వేలాది మొక్కలను నాటడం, పర్యా వరణ పరిరక్షణ అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఏడాది కూడా గణేశ్ ఉత్సవాల సందర్భంలో విత్తన,మట్టి మొక్క గణపతుల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# సబ్ జూనియర్ స్టేట్ మీట్ లో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన హెచ్ఎం యన్.చందు



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఐటిడిఏ అధికారుల ప్రోత్సాహకాలు మరువలేనివి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు తెలంగాణ సబ్ జూనియర్స్ స్టేట్ మీట్ లో సోమభద్ర,వాసు పాల్గొని పథకాలు సాధించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్ ప్రోత్సాహంతో రన్నింగ్ స్పైక్స్ అందజేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.చందు, పిడి బాలసుబ్రమణ్యం, అథ్లెటిక్ కోచ్ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఎం చందు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తున్న ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ మరియు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు లకు గిరిజన విద్యార్థులు రుణపడి ఉంటారని, ఐటిడిఏ అధికారులు అందించే సహాయ సహకారాలతో మరియు ప్రోత్సాహాలు మరువలేవని, ఇదే స్ఫూర్తితో మరింత విజయాలు సాధించే విధంగా క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి బాలసుబ్రమణ్యం,వార్డెన్ పోలబోయిన వెంకటేశ్వర్లు, బట్టు శంకర్, ఎస్ బాలు, సతీష్ కుమార్, భగవాన్ దాస్,యం.బాలు,కృష్ణ, సుక్య కోచ్ ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# హైదరాబాద్ నేడు ఓయూకు సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 25**

20 ఏళ్ల తర్వాత ఓయూకు వెళ్తున్న తొలి సీఎం రేవంత్ యూనివర్సిటీలో హాస్టల్‌ను ప్రారంభించనున్న రేవంత్ ఓయూలో రూ.80 కోట్లతో కొత్త హాస్టల్ నిర్మాణం 1,200 మంది విద్యార్థులకు వసతి సదుపాయం రీసెర్చ్ ఫెలోషిప్ పథకాన్ని ప్రారంభించనున్న సీఎం మరో రెండు గిరిజన హాస్టళ్లకు రేవంత్ శంకుస్థాపన ఓయూ విద్యార్థులతో మాట్లాడనున్న సీఎం రేవంత్ ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగం

# ఫోన్ మాట్లాడు తుందని పెట్రోల్ పోసి తగలబెట్టిన భర్త



**నాగర్ కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 25**

ఫోన్ మాట్లాడుతుందని ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను హత్య చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టిన భర్త రాంగ్ నెంబర్ ద్వారా పరిచయం.. ప్రేమించి పెళ్లి చేసుకున్న జంట నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన శ్రీశైలంకి రాంగ్ నెంబర్ ద్వారా పరిచయమైన మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోటూర్‌కు చెందిన శ్రావణి (27) ఫోన్‌లో మాట్లాడుకుంటూ ప్రేమలో పడి 2014లో పెళ్లి చేసుకున్న ఈ జంట.. వీరికి ఒక బాబు, పాప పెళ్లయిన కొంతకాలానికే భర్త, పిల్లలను వదిలేసి తన అక్క భర్తతో వెళ్లిపోయిన శ్రావణి.. ఏడాది క్రితం మళ్ళీ తిరిగి రాగా ఆమెను భార్యగా అంగీకరించిన శ్రీశైలం శ్రావణి ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడటం, చాటింగ్ చేయడం గమనించి తరచూ గొడవపడ్డ శ్రీశైలం పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు చెప్పినా వినకపోవడంతో ఆమెను హత్య చేయాలని పథకం వేసిన భర్త

# బౌద్ధ దమ్మ సంఘం కార్యవర్గం ఎన్నిక

తాళ్లరేవు : మండల త్రిరత్న బౌద్ధ దమ్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. ఉపాసకులు నరసింహమూర్తి, శ్రీరాములు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్షులుగా జక్కల ప్రసాద్‌బాబు, కార్యదర్శిగా గుత్తాల సుబ్రహ్మణ్యం, ట్రెజరర్‌గా పినిపే నాగేంద్రరావు, ఉపాధ్యక్షులుగా కూరాటి రామారావు, సహాయ కార్యదర్శిగా పొనుగుమట్ల రత్నప్రభ, మరో పదిమంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీతో ఉపాసకులు నరసింహమూర్తి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన బౌద్ధ దమ్మ సభ్యులు పాల్గొన్నారు.

# రెండు పడక గదులను తనిఖీ..

## లబ్దిదారులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు,25 నివాస్ న్యూస్ ప్రతినిధి:- రెండు పడక గదుల నివాస ప్రాంతంలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి ఆదేశించారు. శామీర్‌పేట మండలంలోని మురహరపల్లి గ్రామంలోని రెండు పడకల గదుల(అపార్ట్మెంట్) సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. 2బి హెచ్ కె లో సరిపడ నీటి వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అనుమతులలో కొంత జాప్యం జరుగుతున్నందున , పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులతో సంప్రదించి , సత్వరమే పరిష్కరించాలని అటవీ, మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటిస్తూ వారి యొక్క సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడుగా, ప్రహారిగోడ నిర్మించాలని కలెక్టర్కు విన్నవించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రహారి గోడ నిర్మాణాకి అయ్యే కావల్సిన నివేదికలు వెంటనే సమర్పించాలని

ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరెంట్ తో పాటు ఇంకా ఏమైనా మిగిలిఉంటే అట్టి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అలాగే అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదులను సందర్శించి కలెక్టర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రమణమూర్తి, శామీర్‌పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డి, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన అర్జీలను స్వతరమే పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- గ్రీవెన్స్ లో ప్రజల నుండి స్వీకరించి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజలు నుంచి వివిధ సమస్యల తో కూడిన దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రజావాణిలో ఇందిర్మ ఇండు (హౌసింగ్), మున్సిపాలిటీ, పెంన్ష న్లు, రెవెన్యూ , మెడికల్, వ్యవసాయ శాఖ, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం (95) దరఖాస్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి దరఖాస్తుపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు, పెండింగ్లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో ఆప్‌లోడ్ చేయాలని తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు జిల్లా నలుమూల నుండి వచ్చి సమస్యలతో కూడిన ఫిర్యాదులు సమర్పిస్తున్నందున, ప్రజావాణిపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారుల పై ఉందని ఆమె తెలిపారు. అలాగే తిరస్కరణకు గురైన దరఖాస్తులపై తప్పక రిమార్కులు వ్రాయాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా నూతన కోర్ట్ ప్రారంభోత్సవం

## లాయర్లను ఘనంగా సన్మానించిన జిన్నారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు

జిన్నారం మండలం నివాస్ న్యూస్ ఆగస్టు25 ఈరోజు జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా నూతన కోర్ట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది మండల కేంద్రంలోని ప్రజలంతా విచ్చేసి కోర్టు ఏర్పాటు అయిన సందర్భంగా వారి ఆనందం వ్యక్తం చేశారు జిన్నారం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో లాయర్లను పిపి లను ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు లాయర్లు పిపీలు కోర్టు రావడానికి కృషిచేసిన ప్రతాప్ రెడ్డి శ్రీధర్ రెడ్డి బాలకిషన్ కు ఘన సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ బ్రహ్మేంధర్ గౌడ్ ఏర్పుల లింగం మల్లేష్ నిఖిల్ గౌడ్ యాదయ్య బాల్ రాజు డప్పు నాని జిన్నారం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# పింఛన్లు తొలగించి మా పొట్టకొట్టొద్దు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అనర్హుల పేరుతో అసలైన వికలాంగుల పింఛన్లు తొలగించి తమ పొట్టకొట్టొదని వికలాంగులు తీవ్ర ఆవేదన చెందారు. పింఛను శ్లాబుల్లో మార్పులు చేసి తక్కువ పింఛను వచ్చే స్లాబుకు తమను పరిమితం చేయడంపై కన్నీటిపర్యంతమయ్యారు. కొద్ది రోజులుగా వికలాంగుల పింఛన్లు రద్దు చేస్తున్నట్టు పేర్కొంటూ ప్రభుత్వం నుంచి అందుతున్న నోటీసులపై వారంతా సోమవారం ఆందోళనలకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి), వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్), ఇతర వికలాంగుల సంఘాల ఆధ్వర్యాన పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను, బాధను వ్యక్తపరిచారు. అన్ని అర్హతలూ ఉండి పింఛను కోల్పోయిన వారు, వారి కుటుంబీకులు తరలివచ్చి రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తోన్న అన్యాయాన్ని ఎత్తిచూపారు. వీల్‌ఛైర్లకు, మంచాలకు పరిమితమైన వారి పింఛన్లను సైతం చంద్రబాబు ప్రభుత్వం ఆపేసిందంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. పింఛను రద్దు నోటీసులతో తమ సహచరులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ల గ్రీవెన్స్‌ల్లో వినతిపత్రాలు అందజేశారు.

# గచ్చిబౌలిలో డ్రగ్స్ పార్టీపై పోలీసుల రైడ్స్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 25**

రాజమండ్రి డిప్యూటీ తహశీల్దార్ మణిదీప్, అమెరికా నుండి వచ్చిన నీలిమ, మరో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు 20 గ్రాముల కొకైన్, నాలుగు గ్రాముల MDMA, 20 ఎన్ టి సి మాత్రలు స్వాధీనం డ్రగ్స్ బెంగళూరు నుండి తీసుకొచ్చినట్లు గుర్తించిన పోలీసులు ప్రధాన నిందితుడు విక్రమ్‌ను డిచ్‌పల్లి పోలీసులు అరెస్టు....

# ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండీ రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపాసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు

# అలాంటి ఆరోపణలకు ఎస్ సిఎస్ టి చట్టం వర్తించదు తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం బహిరంగ ప్రదేశంలో జరిగిన ఘటనలకే ఎస్ సి, ఎస్ టి.చట్టం వర్తిస్తుందని హైకోర్టు తెలిపింది. ప్రైవేటు సంభాషణలు, వాట్సాప్/ మెయిళ్లలో కులదూషణ చేశారన్న ఆరోపణలకు వర్తించదని స్పష్టం చేసింది. మాజీ భార్య, ఆమె తండ్రి గతంలో వాట్సాప్, మెయిల్లో దూషించారని ఓ వ్యక్తి పెట్టిన కేసును హై కోర్ట్ విచారించింది. ప్రత్యక్ష సాక్షులు లేరని, బహిరంగ ప్రదేశంలో దూషించినట్లు ఆధారాలు లేవని కేసును కొట్టివేసింది.

# పోరాడిన మినీ వర్కర్లకు జేజేలు

కాకినాడ : అంగన్‌వాడీ మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని పోరాడి విజయం సాధించిన అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి, సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ జేజేలు పలికారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో యూనియన్ నాయకురాలు బి.బాంధవి అధ్యక్షతన విజయోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఫలితాలు వస్తాయని మినీ అంగన్‌వాడీ వర్కర్లు నిరూపించారని అన్నారు. భవిష్యత్తులో మిగిలిన సమస్యలపై పోరా టానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి టీచర్లు, హెల్పర్ల పనిని మినీ వర్కర్లు ఒక్కరే చేసే వారని అన్నారు.

# హైదరాబాద్లో మరో సారి డ్రగ్స్ కలకలం



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

రేపుతోంది. అబిడ్స్లోని ఓ పబ్లో 33 గ్రాముల కొకైన్ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులో ఈ డ్రగ్స్ను ముగ్గురు యువకులు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. రూ. 9వేలకు ఒక్కో గ్రాము కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. మిస్బా ఉద్దీన్, అలీ అస్గర్, జుబేర్ అలీని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# లోన్ కోసం సిబిల్ అవసరం లేదు కేంద్ర ప్రభుత్వం




**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

లోన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.లోన్ కోసం సిబిల్ స్కోర్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. మీరు తొలిసారి లోన్ అప్లై చేయాలనుకుంటే, మీ క్రెడిట్ స్కోర్ లేకపోయినా బ్యాంకులు మీ అప్లికేషన్ను రిఫ్యూ చేయలేవు.దీన్ని బట్టి చూస్తే, మీరు కొత్త బిజినెస్ స్టార్ట్ చేయాలని లేదా మీ వ్యక్తిగత అవసరాల కోసం లోన్ తీసుకోవాలని చూస్తున్నట్లయితే సిబిల్ స్కోర్ లేకపోయినా భయపడాల్సిన పని లేదు..!!

# తిరుమూరులో నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 25**

తిరుపతి జిల్లా వాకాడు మండలం తిరుమూరు గ్రామంలో ప్రభుత్వ ప్రవేశపెట్టిన నూతన రేషన్ స్మార్ట్ కార్డులను సోమవారం ఉదయం లబ్ధిదారులకు తిరుపతి జిల్లా తెలుగు యువత అధికారి ప్రతినిధి కుంచం దయాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు విఆర్ఓ హరిబాబు, వీఆర్ఏ కామేశ్వరమ్మ, చౌకధర డిపో డీలర్ పామంజి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ గవర్నర్ ను కలిసిన యువ నాయకుడు గూడెం విక్రం రెడ్డి



**పటాన్చెరు నివాస్ న్యూస్ ఆగస్టు 25**

రాజస్థాన్ రాష్ట్ర పర్యటనలో భాగంగా.. రాష్ట్ర గవర్నర్ శ్రీ హరి బాబు బగడే ను సోమవారం పటాన్చెరు యువ నాయకులు గూడెం విక్రం రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ జకారియా, సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి కె కాలనీ చైతన్య భూమి ప్రాంగణంలో బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

**42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకు దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు.**
**తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం**
**తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్,మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ**
**మాజి కౌన్సిలర్,ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ**
**అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్**
**ఈ నెల ఆగస్టు 27 నుండి డిసెంబర్ 27 వరకు తెలంగాణ**
**రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా అమలు చేయాలి..!**





కీసర,ఆగష్టు 24,(నివాస్ న్యూస్) : తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో వార వారం జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారికి 181వ పూలమాల కార్యక్రమానికి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల స్మరించుకొని,అనంతరం మాజి కౌన్సిలర్, ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్, ఆర్ జి కే మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.పూలమాల కార్యక్రమం అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన దళిత బిడ్డ తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ కు నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మేరకు బీసీల 42% శాతం రిజర్వేషన్ల సాధన కోసం,తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేయాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎక్కువ జనాభా మన దళిత బహుజనులదేనని మనమంతా కలిసి ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల కోసం ఒక్కటిగా అందరం కలిసి బలంగా పోరాడుదామని పిలుపునిచ్చారు..ఎస్సీ, ఎస్టీ, బీసీలము వేరు కాదు వేమంతా ఒకటేనని ప్రజలను చైతన్య పరచడానికి,పాదయాత్ర, రథయాత్రలతో పాటు ప్రతి జిల్లాలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున దళిత బహుజనలంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత రాజేంద్రప్రసాద్, మాల సంఘం గౌరవ అధ్యక్షులు తాడేపల్లి అబ్బులు, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తగిలే రాధాకృష్ణ, మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, మాల సంఘం కోశాధికారి చెన్నయ్య,ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సంఘం సభ్యులు పాడుగుల చంద్రమౌళి,కె వి రావు,జయమయ్య,మురళి, తదితరులు పాల్గొన్నారు.

# గాజాలో ఆగని ఆకలి చావులు 290 మంది మృతి!




హైదరాబాద్ నివాస్ న్యూస్

ఆగస్టు 25 నిత్యవసర వస్తువుల సరఫరాపై ఇజ్రాయెల్ ఆంక్షలు విధించిన నేపథ్యంలో గాజాగా ఆకలి చావులు కొనసాగుతున్నాయి. ఆకలి కారణంగా మరణించిన వారి సంఖ్య 290కు చేరుకొంది. వీరిలో 114 మంది పిల్లలు ఉన్నారు. ఈ మేరకు గాజాలోని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ది గ్లోబల్ హంగర్ మానిటర్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ సైతం గాజాలోని కరువు పరిస్థితులను ఇప్పటికే నిర్ధారించింది. అందులో భాగంగా ఉత్తర గాజా గవర్నరేట్ పరిధిలోని బీట్ హనూన్, జబాలియా తదితర నగరాల్లోని పరిస్థితులు దాదాపుగా అలాగే ఉన్నాయని.. కొన్ని ప్రదేశాల్లో అంతకంటే దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఉత్తర గాజాలో ఆహార భద్రతపై తగినన్ని వివరాలు తమ వద్ద లేదని పేర్కొంది. కానీ ఈ ప్రాంతానికి అత్యవసరంగా ఆహారాన్ని అందించాల్సిన ఆవశ్యకత మాత్రం ఉందని స్పష్టం చేసింది. ఇక దక్షిణ గాజాలోని రఫా గవర్నరేట్‌పై తాము విశ్లేషణలు చేయలేదని ఈ సంస్థ వివరించింది. అదీకాక ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్ విస్తృతమైన సైనిక కార్యకలాపాలు కారణంగా.. విధ్వంసం అధికంగా ఉందని తెలిపింది. ఇక్కడ జనాభా సైతం అంతగా లేదని స్పష్టం చేసింది. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నాటికి గాజా గవర్నరేట్ పరిధిలో నివసిస్తున్న వారిలో 30 శాతం మంది మాత్రమే ఉన్నారని చెప్పింది. వీరంతా ఫేజ్ 5 స్థాయి ఆహార లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించింది. అలాగే ఆ ప్రాంతంలోని వివిధ గవర్నరేట్ల పరిధిలోని ప్రజలు ఫేజ్ 4 అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. మరోవైపు సెంట్రల్ గాజాలోని డీర్ ఎల్ బాలా, దక్షిణాన ఖాన్ యూనిస్ గవర్నరేట్లకు సెప్టెంబర్ చివరి నాటికి కరువు పరిస్థితులు విస్తరిస్తాయని అంచనా వేసింది. అయితే పరిస్థితులు రోజురోజుకు దిగజారి పోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. 2023, అక్టోబర్ 7వ తేదీన గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన నాటి నుంచి నిన్న మొన్నటి వరకు మరణించిన వారి సంఖ్య 62,004కు చేరింది. అలాగే ఈ యుద్ధం కారణంగా 156,000 మంది గాయపడ్డారు.

# రైతుల పట్ల అంకిత భావంతో ఉన్నది కొనప మాత్రమే



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్టు 25 రైతుల పట్ల కోనేరు కోనప్ప పూర్తి అంకితభావంతో ఉన్నారు ఈనెల 22న బట్టుపల్లి వద్ద కోనప్ప రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలపై మాట్లాడారు అదేవిధంగా రైతుల తరఫున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు గతంలో కూడా అంటే 2007లో అధికారంలో ఉండి కూడా యూరియా కోసం కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నా చేసి రెండు రైలు భోగిల యూరియా అని తెప్పించి నేరుగా గ్రామాల్లోకి తీసుకెళ్లి రైతులకు యూరియా పంచిన ఘనత కోనప్ప దే కోనప్ప రైతుల యూరియా కష్టాలపై మాట్లాడడంతో ఇప్పుడు అందరికీ యూరియా కష్టాలు గుర్తు వచ్చాయి అందరూ యూరియా కష్టాల పై మాట్లాడుతున్నారు రాస్తారోకోలు ధర్నాలు గుర్తుకు వస్తున్నాయి రైతుల కోసం అహర్నిశలు పాటుపడేది కోనేరు కోనప్ప గతంలో సబ్సిడీపై సోయాబీన్ ఇప్పించడం గాని గతంలో వరి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడుతుంటే కోనప్ప జిల్లా అధికారులతో మాట్లాడి రైతుల ఇబ్బందులు తీర్చడంలో గాని రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇప్పించడంలో గానీ సబ్ స్టేషన్ల తో పాటు కౌటాలలో 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంలో కోనేరు కోనప్ప చూపించిన శ్రద్ధ మరువలేనిది కౌటాల మండలంలోని తాటి పెల్లి గ్రామంలో అప్పుల్లో ఉన్న రైతులు మిర్చి పంట ద్వారా ఆర్థిక లాభాలు పొందడమే కోనప్పఅంకితభావానికి నిదర్శనం

# దెయ్యం పట్టినట్లు నటిస్తూ భర్తను చితకబాదిన భార్య



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 25**

ఖమ్మం జిల్లా పెనుబల్లి(M) వీఎం బంజర్ పంచాయతీ జంగాల కాలనీలో ఓ మహిళ తన భర్తపై దాడి చేసింది. భర్త గంగారాం(51) తరచూ మద్యం తాగి వచ్చి గొడవ చేస్తున్నాడని భార్య లక్ష్మి దెయ్యం పట్టినట్లు నటిస్తూ చితకబాదింది. నోట్లో గుడ్డలు కుక్కి, కర్ర, ఇనుప రాడ్డుతో దాడి చేసింది. పక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలైన గంగారాంను బంధువులు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదుతో లక్ష్మిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# బాపట్ల జిల్లాలో భారీ చోరీ కంటైనర్ లారీ నుంచి 255 ల్యాప్ టాప్ లు మాయం!



**బాపట్ల జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 25**

బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల వద్ద ఘటన ముంబయి నుంచి చెన్నైకి నాలుగు కంటైనర్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు తరలిస్తుండగా చోరీ చోరీకి గురైన ల్యాప్‌టాప్‌ల విలువ రూ. 1.85 కోట్లు ఉంటుందన్న కంపెనీ ప్రతినిధులు బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల వద్ద జరిగిన భారీ చోరీ ఘటన వ్యాపార వర్గాలలో ఆందోళన కలిగిస్తోంది. ముంబయి నుంచి చెన్నైకి ఒక కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులను నాలుగు కంటైనర్లలో తరలిస్తుండగా, ఒక కంటైనర్‌లోని 255 ల్యాప్‌టాప్‌లను దుండగులు చాకచక్యంగా అపహరించారు. ఈ క్రమంలో అద్దంకి మండలం చిన్నకొత్తపల్లి వద్ద కంటెయినర్ అలారం బ్రేక్ అయినట్లు కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందింది. ఈ ఘటన శనివారం జరగగా, కంపెనీ ప్రతినిధులు వెంటనే స్పందించారు. అయితే అప్పటికే లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై నిన్న మేదరమెట్ల పోలీస్‌స్టేషన్‌లో కంపెనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై చీరాల డీఎస్పీ మొయిన్ మీడియాతో మాట్లాడుతూ.. నిందితులను పట్టు

# వినాయక చవితి సందర్భంగా ఉత్సవ సమితులు, మండపాల నిర్వాహకులకు శుభవార్త



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

వినాయక ఉత్సవాలు జరిగే రోజుల్లో మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నా దృష్టికి మీరు తీసుకువచ్చిన వినతిని సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో చర్చించాను. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు అంగీకరించిన ప్రభుత్వం.. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేయనుంది. రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గా పందిళ్లకు కూడా ఉచిత విద్యుత్ అందిస్తాం. వినాయక చవితి, దసరా ఉత్సవాల ఉచిత విద్యుత్ కోసం రూ.25 కోట్లు కూటమి ప్రభుత్వం వెచ్చించనుంది.

# ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో భారీ స్కామ్




**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

ఎన్ ఆర్ ఐ కోటా అడ్మిషన్ రాకెట్‌ను ఛేదించిన ఈడీ ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో.. నకిలీ ఎన్ ఆర్ ఐపత్రాలతో 18 వేల సీట్ల గోల్‌మాల్ మెడికల్ కాలేజీలపై దాడులు నిర్వహించిన ఈడీ ఎన్ ఆర్ ఐ.సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్న ఈడీ అధికారులు యూఎస్‌లో పనిచేస్తున్న నోటరీ అధికారుల నకిలీ స్టాంపులను గుర్తించిన ఈడీ.

# వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి కేంద్రం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

వీధికుక్కలకు టీకాలు, స్టెరిలైజేషన్ వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన వేళ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కనీసం 70 శాతం శునకాలకు టీకాలు, స్టెరిలైజేషన్ తప్పనిసరి చేసింది. అనంతరం మళ్లీ వాటిని ఉన్నచోటే విడిచిపెట్టాలని ఆదేశించింది. ప్రతి రాష్ట్రం ఈ నిబంధనలు అమలు చేస్తున్నట్లు నెలవారీ రిపోర్టును సమర్పించాలని స్పష్టం చేసింది.

# డి ఎస్ సిసర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ మార్పు

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

16,347 డి ఎస్ సి పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ మారినట్లు మెగా డి ఎస్ సి కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. తొలుత సోమవారం వెరిఫికేషన్ నిర్వహించాలని భావించినా పలు కారణాలతో మంగళ, బుధవారాల్లో చేపట్టనున్నట్లు వివరించారు. ఆన్లైన్ అప్లికేషన్లో అభ్యర్థి ఎంపిక చేసుకున్న పోస్టుల ప్రాధాన్యత క్రమంలోనే సివి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 22న మెరిట్ లిస్ట్ రిలీజైన విషయం తెలిసిందే.

# ఇది కదా కావలసింది భారతదేశానికి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 25**

మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వం మొత్తం ఎంపిక చేసిన 1800 గణపతి భజన మండలాలకు నవరాత్రి ఖర్చుల కోసం ఒక్కొక్క దానికి 25,000/- చొప్పున గ్రాంట్ ఇచ్చిన మహారాష్ట్ర ప్రభుత్వం. హిందువులకు ఇలాంటి ప్రభుత్వం కావాలా హిందువులను,హిందూ మతాన్ని, దేశాన్ని నాశనం చేసే కాంగ్రెస్ పార్టీ తో సహా అన్ని కుటుంబ పార్టీలు కావాలా? నిజమైన హిందూవులారా ఆలోచించండి. కుటుంబేతర పార్టీ ఒక్క బిజెపి పార్టీ మాత్రమే ఇది కదా భారత దేశానికి కావల్సింద

# పంజా విసిరిన విద్యుత్ శాఖ

**అర్థం కాని పరిస్థితిలో కేబుల్ నెట్ వర్క్, ప్రైవేట్ టెలికామ్ యజమానులు**

**సంవత్సరాలు తరబడి ఉన్న స్తంభాలకు తీగలను తొలగించిన విద్యుత్ శాఖ**

**విద్యుత్ శాఖ ఏడి,ఏఈ సమక్షంలో స్తంభాలకు ఉన్న తీగలను తొలగించిన విద్యుత్ శాఖ లైన్మెన్లు.**

**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్**

ఆగస్టు 25 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో ఈ రోజు ఎన్నో సంవత్సరాలు తరబడి స్తంభాలకు వేలాడుతున్న తీగలను కట్ చేయడం జరిగింది. ఇంత హుటాహుటిన తీగలు కట్ చేయడం వలన కేబుల్ సంస్థలకు, టెలికాం యజమానులకు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. పట్టణంలోని అన్ని కాలనీలో కేబుల్ నెట్ వర్క్, ఇంటర్నెట్ సరఫరా ఒక్కసారిగా ఆగిపోయింది. యజమానులకు సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా తీగలు కట్ చేయడంలో అంతరాయం ఏమిటో అర్థం కాని పరిస్థితి. తమ జీవితాలు పణంగా పెట్టి నడిపిస్తున్నట్టి సంస్థలకు ఒక్కసారిగా గట్టి దెబ్బ అని చెప్పవచ్చు. మా పై దయ ఉంచి ఒక్కసారి ఆలోచించండి అని కేబుల్ నెట్వర్క్, టెలికంయజమానులు ప్రాధేయాప డుతున్నారు.



# ప్రభుత్వానికి జిన్నారం మండల తాసిల్దార్ ద్వారా మెమోరాండం సమర్పించిన రేషన్ డీలర్ల యూనియన్

**ప్రభుత్వం ద్వారా రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జిన్నారం మండలం రేషన్ డీలర్ అసోసియేషన్**

జిన్నారం మండలం నివాస్ న్యూస్ ఆగస్ట్ 25 తెలంగాణ రాష్ట్ర డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్లు కమిషన్ త్వరగా విడుదల చేయాలని తెలంగాణ డీలర్లు పటాన్చెరు నియోజకవర్గంలో జిన్నారం మండలం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మండల డీలర్లు అందరూ కలిసి మండల రెవెన్యూ అధికారికి విన్నవించారు తెలంగాణ రాష్ట్రంలో 17200 మంది రేషన్ డీలర్లు ఉన్నారు ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఆ తర్వాత 2025 జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు



కమిషన్ విడుదల చేయడం లేదు కమిషన్ ఏ నెలలో డీలర్ ఖాతాలో ఆనెల జమ చేయాలని రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దయచేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేయాలని డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని జిన్నారం మండల డీలర్లు కోరారు.

# బి.పి మండల్ స్ఫూర్తితోనే..!

## బి.సి రాజకీయ రిజర్వేషన్లు సాధ్యం



**హనుమకొండ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 25:**

"వేల ఏండ్లుగా భారతదేశ సమాజ అభివృద్ధి కోసం ఎనలేని సేవ చేసిన బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు తప్పనిసరిగా రావాలి. దానికి మార్గం ఐక్య ఉద్యమాలే. బి.పి మండల్ చూపిన దారిలో ముందుకెళితేనే బి.సి రాజ్యాధికారాన్ని సాధించగలం" అని బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు.

బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి సందర్భంగా, హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్‌లో "సామాజికన్యాయం - రాజకీయ పార్టీలు" అనే అంశంపై ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ప్రధాన ప్రసంగాలు డాక్టర్ కూరపాటి రమేష్

"స్వాతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు బి.సి లు ఐక్యంగా పోరాడి చరిత్ర సృష్టించారు. ఇకపై కూడా పార్టీలకు, కులాలకు అతీతంగా ఐక్య ఉద్యమాల ద్వారానే బి.సి లకు సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. బి.సి సమాజం నుండి ఎదిగిన వారు త్యాగపూర్వక ఉద్యమాలకు ముందుకు రావాలి" అన్నారు.

బి.సి మహాసేన రాష్ట్ర కో-కన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి

"మండల్ కమీషన్ నివేదికలోని 40 అంశాల్లో నేటి వరకు పూర్తిగా అమలైనది ఒక్కటి కూడా లేదు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇంకా సక్రమంగా లేవు. మండల్ త్యాగాన్ని ఆదర్శంగా తీసుకొని, నివేదిక అమలు కోసం నిరంతర పోరాటం తప్పనిసరి" అన్నారు.




ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్

"రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటుచేశారు. కానీ, కకా కలేల్కర్ కమీషన్ నుండి కామారెడ్డి డిక్లరేషన్ వరకు వచ్చిన నివేదికలు అమలు కానివి పాలకుల దుర్మార్గానికి నిదర్శనం. బి.సి శక్తి రాజకీయ శక్తిగా మారితేనే నిజమైన అభివృద్ధి జరుగుతుంది" అన్నారు.


ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

"బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ం మూడు ప్రధాన పార్టీలూ బి.సి రిజర్వేషన్ల విషయంలో మోసపూరిత రాజకీయాలు ఆడుతున్నాయి. 10 ఏళ్ల పాలనలో బి.సి లను మోసం చేసిన బిఆర్ఎస్ ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తోంది. బిజెపి ముస్లిం బి.సి పేరుతో రిజర్వేషన్లను అడ్డుకుంటోంది. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినా అమలులో ఏమీలేదు. ఈ మోసపూరిత పార్టీలను బి.సి లు ఐక్యంగా ఓడించాలి" అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు లబి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఛైర్మన్ కొంగ వీరాస్వామి స్వాగతోపన్యాసం చేశారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ కుమార్, న్యాయవాదులు చిల్లా రాజేంద్రప్రసాద్, కొండబత్తుల రమేష్ బాబు, తీగల జీవన్ గౌడ్, ఎగ్గడి సుందర్ రామ్, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు, వివిధ సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొని బి.పి మండల్ జయంతికి పుష్పాంజలులు ఘటించారు.

# "చదువు అంటే చైతన్య యూనివర్సిటీనే విద్యా విప్లవ శకానికి నాంది పలికిన సి.పి. రెడ్డి ఘనత"





**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 25:**
భారతదేశ విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు చోటు చేసుకున్నాయి. అయితే, చైతన్య యూనివర్సిటీ స్థాపన మాత్రం ఒక చరిత్రాత్మక విప్లవం.

ఈ మహత్తర ప్రయాణానికి రూపకర్తగా నిలిచిన డాక్టర్ సి.పి. రెడ్డి నేడు విద్యా దళపతిగా, విద్యా విప్లవ శంఖధ్వని ఊదిన నాయకుడిగా, భవిష్యత్ తరాలకు దారిదీపంగా నిలిచారు.

సి.పి. రెడ్డి – విద్యా విప్లవ దళపతి

ఆయన నిశిత కృషి వల్లే, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, ఉన్నత విద్య రంగాల్లో లక్షలాది విద్యార్థులు జాతీయ – అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలిగారు.

"చదువుల సేద్యం చేసిన కర్షకుడు – పట్టుదల ఎరువులు చల్లి విద్యార్థుల భవిష్యత్తును బంగారు పంటగా పండించిన శ్రామికుడు" అనే వర్ణన ఆయనకే సరిపోతుంది.

వేలాది ఉపాధ్యాయులకు ఉపాధి, లక్షలాది కుటుంబాలకు భవిష్యత్తు ఇచ్చిన ఘనత ఆయనకే చెందుతుంది.

చైతన్య యూనివర్సిటీ ప్రత్యేకతలు

ఆసియా ఖండంలోనే ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రపంచస్థాయిలో నిలబెట్టిన ముఖ్య విద్యాసంస్థల్లో ఒకటి.

"చైతన్య" అనే పేరు పలికితేనే అది నైపుణ్యం – ప్రమాణికత – విశ్వసనీయతలకు మారుపేరు అని నేడు యావత్ దేశం చెబుతోంది.

విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం, పరిశోధన దృక్పథం, కొత్త ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించే నూతన విధానాలు.

తల్లిదండ్రుల ఆకాంక్షలకు వారధి, విద్యార్థుల కలలకు దారిదీపం.

చుంచు కుమార్ వ్యాఖ్యలు

"సిపి రెడ్డి గారి కృషి వల్లే చదువు అంటే చైతన్య యూనివర్సిటీ అనే గుర్తింపు రూపుదిద్దుకుంది.

భారతదేశంలోని అనేక ప్రైవేట్ యూనివర్సిటీలు కేవలం వ్యాపార దోరణి కోసం నకిలీ పత్రాలు సృష్టించి, అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను మోసం చేస్తున్నాయి.

కానీ నిజమైన భవిష్యత్తు చూపింది, నైపుణ్యం అందించింది, దేశ విదేశాలలో అగ్రస్థానాలు సంపాదింపజేసింది ఒక్క చైతన్య యూనివర్సిటీ మాత్రమే.

ఇది విద్యార్థులను ప్రపంచ స్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన సిపి రెడ్డి ఘనత. ఇదే నిజమైన విద్యా సంస్కరణ" అని చుంచు కుమార్ అన్నారు.

శ్రీశ్రీ – వేమన తాత్వికతలో చైతన్య ఆలోచన

"విద్య లేకపోతే వెలుగు లేదు వెలుగు లేకపోతే లోకం లేదు" అని వేమన చెప్పినట్లు, చైతన్య యూనివర్సిటీ లక్షలాది జీవితాల్లో వెలుగు నింపింది.

శ్రీశ్రీ లి"మహాప్రస్థానం" లో రాసినట్లు – "కొత్త లోకాలు సృష్టించాలి – కొత్త మనుషులు పుడాలి" అనే ఆలోచనను సి.పి. రెడ్డి తన విద్యా ప్రస్థానంతో సాకారం చేశారు.

వేమన మాటల్లో – "గురువుగూర్చి తెలియని విద్య వృథా" అన్నట్లే, ఆయన చూపిన చదువుల జ్యోతి లేకపోతే వేలాది ప్రతిభావంతుల భవిష్యత్తు వెలుగులోకి వచ్చేది కాదు. "జయ జయహో చైతన్య యూనివర్సిటీ జయహో సి.పి. రెడ్డి విద్యా దళపతీ

# ఘనంగా నాగులవరం పి ఏ సి ఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం





**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 25**
బోగోలు మండలంలోని నాగులవరం పిఏసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం చెంచులక్ష్మీపురం గ్రామంలో సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు..ప్రమాణ స్వీకారం చేసిన నాగులవరం పి ఏ సి ఎస్ ప్రెసిడెంట్ గా చిలకపాటి వెంకటేశ్వర్లు,డైరెక్టర్లుగా లక్కాకుల మాధవరావు,వాయిల సుధా ప్రమాణ స్వీకారం చేశారు..ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, కార్యకర్తలు.ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న రైతులు,టిడిపి, బిజెపి, జనసేన నాయకులు,కార్యకర్తలు..ప్రతి రైతుకు అండగా ఉంటానని బోగోలుకు మండలానికి పూర్వ వైభవం తీసుకొస్తారని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిగారు..

## అంకితభావంతో పని చేసే వారికి పెద్దపీట



**నివాస్ న్యూస్ ప్రతినిధి**
కాకినాడ : క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు ఎంపికపై ప్రతిపాదనలను మంత్రి అచ్చెన్నాయుడు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి అందరూ ఏకమై పని చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ బలం గ్రామాల నుంచి పార్లమెంట్ స్థాయికి మరింత విస్తరించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టసాధ్యమైన పోరాటం ద్వారానే పార్టీ విజయాలు సాధిస్తుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకుల వివరాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు.

## పిజిఆర్ఎస్‌కు వెల్లువెత్తిన అర్జీలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**
కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 631 అర్జీలు అందాయని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి వెల్లడించారు. సోమవారంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మనీష, డిఆర్ఓ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సిపిఓ పి.త్రినాథ్, జిజిహెచ్ ఎస్‌డిసి ఎన్.శ్రీధర్‌లతో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఆయా అర్జీలను సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. పెద్దాపురంలో%ా%స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఐదు దరఖాస్తులు వచ్చాయని ఆర్‌డిఓ శ్రీరమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పిఠాపురంలో స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 53 అర్జీలు అందాయి. పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

# పచ్చదనం పరిఢవిల్లేలా చిన అమిరం సుందరీకరణ

మొక్కల సంరక్షణకు ఏర్పాటు చేసిన గ్రీన్ మ్యాట్ పెన్సింగ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం : నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్ట్25, పచ్చదనం పరిఢవిల్లేలా చినఅమిరం గ్రామాన్ని సుందరీకరణ చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం చిన అమిరం గ్రామంలో కిలో మీటర్ పొడవున మొక్కల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన గ్రీన్ మ్యాట్ పెన్సింగ్ ను ఎమ్మెల్యే అంజిబాబు పరిశీలించారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రామం ఇరువైపుల మొక్కలను నాటడం గొప్ప విశేషమన్నారు.

పర్యావరణ రక్షణ, సుందరీకరణలో చిన అమిరం గ్రామం ముందు వరుసలో ఉందన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనిచేసిన ప్రాంతాల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి




గోకవరం నివాస్ న్యూస్ ప్రతినిధి వైద్య సిబ్బంది పనిచేసే ప్రాంతంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఎంపీటీసీలు మండల పరిషత్ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. గోకవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గోకవరంలోని ఎంపీపీ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్య సిబ్బంది రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాల్లో ఉండకుండా వెళ్ళిపోతున్నారని అదేవిధంగా గోకవరం మండలంలోని రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీలు విజ్ఞప్తి చేశారు.వైద్య సిబ్బంది 24 గంటలు పనిచేసే ప్రాంతంలో ఉండేవిధంగా వైద్య సిబ్బందిని ఆదేశిస్తామని ఎంపీడీవో గోవిందు తెలిపారు. అదేవిధంగా రైతులకు గోకవరం మండలం లో రైతులకు ఎరువుల నిమిత్తం 1418 టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగిందని ఇంకా 300 టన్నుల యూరియా సరఫరా చేయవలసి ఉంటుందని వీటిని సత్వరమే అందజేస్తామని వ్యవసాయ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు. గోకవరం మండలంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి పనులు జరుగుతున్నాయని ఏఈ వీరన్న తెలిపారు.అదేవిధంగా గోకవరం మండలంలో పండ్ల తోటలు పెంపకం నిమిత్తం ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 100% సబ్సిడీపై పండ్ల తోట పెంపకానికి మొక్కలు కావలసిన నిధులు అందజేస్తామని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అప్పలరాజు తెలిపారు. గోకవరం మండలంలో హౌసింగ్ పథకం కింద 590 ఇల్లు సాంక్షన్ అయ్యాయని వాటిలో 201 ఇల్లు నిర్మాణం పూర్తయ్యాయని హౌసింగ్ ఏఈ సాయిబాబా తెలిపారు.గోకవరం మండలంలో ప్రమాదకరంగా ఉన్న 13 కరెంటు స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు వేస్తున్నామని వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ తొమ్మిది గంటలు సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో త్రాగునీటి పనులు చేపడుతున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోకవరం తాసిల్దార్ రామకృష్ణ, వైస్ ఎంపీటీసీలు మడికి మైనర్ బాబు,గోకాడ చిట్టిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రభుత్వ వైద్యులు రామలక్ష్మి, నికిత,ఎంఈఓ చిన్న రాజు దొర, పలు పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# పిల్లా చంటిబాబుని కలిసిన ఆర్యవైశ్య సంఘ నాయకులు



గోకవరం నివాస్ న్యూస్ ప్రతినిధి గోకవరం మండల టిడిపి కన్వీనర్ పిల్లా అర్జున సారధి (చంటిబాబు) ని మర్యాదపూర్వకంగా కలిసిన గోకవరం ఆర్యవైశ్య సంఘ నాయకులు. ఇటీవల కాలంలో గోకవరం మండల టిడిపి కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో పిల్లా చంటిబాబును తన సగృహమైన వెదురుపాకలో కలిసి మర్యాదపరంగా సాలువా కప్పి,పూలమాలతో సత్కరించడం జరిగింది. టిడిపి బలోపేతనికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను భుజాన వేసుకోవాలని చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోగోకవరం గుబ్బలమ్మ తల్లి ఆలయ కమిటీ ట్రెజరర్ ముమ్మిడివరపు నారాయణరావు , గోకవరం పంచాయతీ మాజీ ఉపాధ్యక్షులు పసుమర్తి రామకృష్ణ, గోకవరం టౌన్ తెలుగుదేశం పార్టీ ట్రెజరర్ చోడిశెట్టి గోపినాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి



అంబాజీపేట : నివాస్ న్యూస్ ప్రతినిధి గంగలకుర్రు గుంట మామిడి తోటలో గల మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలంటూ స్థానిక వాసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి సోమవారం పి జిఆర్ఎన్‌లో అంబాజీపేట తహశీల్దార్ చినబాబు, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంట్ బస్తాల వినియోగంలో లేక గడ్డ కట్టాయని, వాటర్ పైప్‌లు, పలు టైల్స్ నిరుపయోగంగా ఉన్నాయని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిధులు దుర్వినియోగం చేసిన సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అసంపూర్తిగా ఉన్న బాత్ రూం లు, ప్రహరీ పూర్తి చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని ఫిర్యాదులు కోరారు.

# పింఛన్ల తొలగింపుపై వికలాంగుల నిరసన



కంటోన్మెంట్ : నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్లను తొలగించడాన్ని నిరసిస్తూ వికలాంగులు సిపిఎం, వైసిపి వికలాంగుల విభాగం ఆధ్వర్యాన వేర్వేరుగా సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేపట్టారు. పింఛన్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ పొట్ట కొట్టొద్దంటూ వారంతా నినాదాలు చేశారు. రీ వెరిఫికేషన్ పేరుతో సదరం సర్టిఫికెట్లతో వికలాంగ శాతం తగ్గించి పింఛన్ల తొలగింపునకు నోటీసులు అందజేశారని ఆవేదన చెందారు. పెన్షన్ తొలగింపు నిరసనగా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వైసిపి వికలాంగుల విభాగం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. అనంతరం నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ మెయిన్ గేటు వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు అందించారు. అంతకుముందు ధర్నానుద్దేశించి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కొండబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1,20,000 మంది, జిల్లాలో 7వేల మంది వికలాంగుల పింఛన్లను ప్రభుత్వం తొలగించిందని అన్నారు. సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ లో 90 శాతం ఉన్న వికలాంగులకు 40 శాతం లోపు వేసి అనర్హులుగా చేశారన్నారు. 2019 నుంచి20 24 వరకు ఇచ్చిన పింఛన్లను రీ వెరిఫికేషన్ చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా చేసిన దగ్గర నుంచి పింఛన్లు పొందుతున్న అర్హులను కూడా తొలగించారని అన్నారు. తొలగించిన వికలాంగ పెన్షన్లను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.తొలగించిన పింఛన్లు కొనసాగించాలని ధర్నావిజయనగరంటౌన్ : రీ వెరిఫికేషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద వికలాంగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ రీవెరిపికేషన్ పేరుతో రాష్ట్రంలో లక్షలాది అర్హులైన వికలాంగుల ఫించన్లు తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. పెన్షన్లు తొలగించడం వల్ల చాలా మంది దానిపైనే ఆధారపడిన వారు రోడ్డున పడుతున్నతారన్నారు. ఏపనికీ వెళ్లలేక, జీవనోపాధిలేక ఉన్న పింఛన్లు పోవడంతో ఆర్ధికంగా నలిగిపోతున్నారన్నారు. తక్షణం తొలగించిన ఫించన్లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా పిర్యాదులు పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో సిపిఎం నాయకులు పి.రమణమ్మ, ఎ.జగన్మోహనరావు, బి.రమణ, వికలాంగులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై పోలీసు జులుం




రాజమహేంద్రవరం నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం పోలీసుల అత్యుత్సాహంతో ఉద్రిక్తంగా మారింది. ఆ సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల సమస్యలపై సోమవారం శాంతియుతంగా ధర్నా ప్రారంభించారు. నగరంలో వివిధ హాస్టల్స్, కాలేజీల నుంచి 1000 మందికి పైగా ఈ ధర్నాకు హాజరయ్యారు. విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నినదించారు.ఆందోళనలకు ఎటువంటి అనుమతీ లేదని బొమ్మూరు సిఐ నేతృత్వంలో పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలుత విద్యార్థి సంఘం నాయకుల నుంచి హ్యాండ్ మైక్ లాక్కున్నారు. ఈ దశ్యాలు ఫోటోలు తీస్తున్న విద్యార్థుల, విద్యార్థి సంఘాల నాయకుల నుంచి సెల్ ఫోన్లు లాక్కొని వెనక్కి ఇచ్చేది లేదంటూ తేల్చి చెప్పారు. అయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళనలు కొనసాగించడంతో బొమ్మూరు సిఐ, డిఎస్పి సమక్షంలోనే విద్యార్థి సంఘాల నాయకులపై దుర్భాషలతో విరుచుకుపడ్డారు. విద్యార్థుల వద్దకు వెళ్లి మీరు ఏ కాలేజీ, మిమ్మల్ని ఎవరు పంపించారు అంటూ బెదిరింపు చర్యలకు పాల్పడ్డారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నేతలను కొద్దిమందిని ఈడ్చి దూరంగా పడేశారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసి అక్కడి నుంచి తరలించేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఆందోళన కొనసాగింది. అనంతరం కొద్దిసేపటికి డిఆర్ఓ టి.సీతారామయ్య అక్కడికి చేరుకున్నారు. విద్యార్థిసంఘాల నాయకులు తమ సమస్యలను విన్నవించడంతోపాటు వినతి పత్రాలు అందజేశారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి అన్ని జిల్లాల్లో చలో కలెక్టరేట్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్‌కు సొంత భవనాలునిర్మించాలని,హాస్టల్ మరమ్మతులకు నిధులు కేటాయించాలని, మెస్ ఛార్జీలు రూ.3000కు పెంచాలని, జిఒ నెంబర్ 77రద్దుచేసి పీజీచదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వా లన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా మాట్లాడారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకుండానే ముందస్తుగానే ఫీజులు కట్టమని వేధింపులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం వేయకుండా ముందస్తుగానే ప్రభుత్వ కళాశాలలో కట్టమని చెప్పడం దారుణంఅన్నారు. తక్షణమే ముందస్తు ఫీజు కట్టించుకోవటం ఆపాలని, హాస్టల్స్‌లో ఖాళీ లేని పరిస్థితిలో ఒక పక్క డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. రాజమండ్రిలో అదనంగా6 హాస్టల్స్ ఏర్పాటు చేయాలని, అద్దె భవనాల్లో ఉన్న హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, రంగంపేట మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, కొవ్వూరు డిగ్రీకళాశాల భవననిర్మాణానికి నిధులు కేటాయించాలని, ఆదికవి నన్నయ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్‌లో అధ్యాపకులు లేక డిపార్ట్మెంట్‌నే లేకుండా చేయటం దారుణమని, తక్షణమే అధ్యాపకులను కేటాయించి డిపార్ట్మెంట్ కొనసాగించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.


# యూరియా కోసం రైతుల పడిగాపులు

సామర్లకోట : నివాస్ న్యూస్ ప్రతినిధి యూరియా కోసం సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద రైతులు పడికాపులు పడుతున్నారు. సోమవారం మండలంలోని అచ్చంపేట సొసైటీ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. మండల పరిధిలో 2200 ఎకరాల్లో రైతులు తొలకరి వరి సాగు చేశారు. 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేశారు. సీజన్ ప్రారంభం నుంచి పూర్తిస్థాయిలో ప్రభుత్వం యూరియా, డిఎపి ఎరువులను సరఫరా చేయకపోవడంతో రైతులు యూరియా కోసం తిప్పలు పడక తప్పనిస్థితి ఏర్పడింది. మండల పరిధిలో 1440 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా 1280 మెట్రిక్ టన్నుల



యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ చెప్పారు. ప్రెయివేట్ డీలర్ల ద్వారా 30 టన్నులు ఏరియా సరఫరా చేసినట్లు వివరించారు. రాజకీయంగా పలుకుబడి ఉన్న రైతులకు సిబ్బంది ప్రాధాన్యత ఇస్తున్నారని, సామాన్య రైతులు క్యూ లైన్‌లలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రెయివేట్ డీలర్‌లు యూరియా ఎరువు కావాలంటే డిఎపిని కొనాలని ఒత్తిడి చేస్తున్నారు. నానో యూరియా, నానో డిఎపి విక్రయిస్తున్న రైతులు వాటిపై మొగ్గు చూపడం లేదు. వీటిని పిచికారి చేయడానికి తమకు అదనపు వ్యయం అవుతుందని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో యూరియా, డిఎపి ఎరువులు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.


# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!


కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య



సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆయన మాటను ఇప్పటికీ ఫాలో అవుతున్నా గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

నివాస్ న్యూస్



నభానటేష్ హాట్ ఇన్ పింక్